జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 30 ఏప్రిల్ 2026 పేజీలు : 14






2 లో..

వడగండ్ల వానతో తడిసిన ధాన్యం...

## రహదారి భద్రత నియమ నిబంధనలను

# ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రహదారి భద్రత నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదివరకు నిర్వహించిన సమావేశాలలో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న, గుర్తించిన రహదారులపై తీసుకొన్న చర్యలపై సమీక్షించారు. ముకుందాపురం బ్రిడ్జి వద్ద గతంలో జరిగిన ...మిగతా 2లో

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**హాలియా,ఏప్రిల్29(ప్రజా జ్యోతి)**

తెలంగాణలో వివిధ నిరసనలు అసెంబ్లీ ముట్టడి పిలుపుల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా హాలియా పోలీసులు బుధవారం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు జాగ్రత్త శాంతిభద్రతల చర్యల్లో భాగంగానే ఈ అరెస్టులు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టు అయిన వారిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్ రెడ్డి,పట్టణ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు పగడోజు సైదాచారి,యువజన నాయకులు ధూపాటి మధుసూదన్ రాజ్,చిత్తరాల మహేష్ తదితరులు ఉన్నారు.




## యువత మత్తు పదార్థాల బారిన పడకుండా

# విస్తృత అవగాహన కల్పించాలి

వార్త 2లో

- జిల్లాలోకి మత్తుపదార్థాలు వచ్చేందుకు ఆస్కారం ఉన్న నెట్ వర్క్‌ను గుర్తించి అడ్డుకట్ట వేయాలి
- జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్







## సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల వద్ద ప్రోమో రన్ కార్యక్రమం

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో భాగంగా సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో మే 3 న నల్గొండ లోని ఎన్జీ కళాశాల వద్ద ఉదయం 6 గంటలకు నల్గొండ ప్రోమో రన్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సొసైటీ ఫర్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మగ్గారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ...మిగతా 2లో

# వడగండ్ల వానతో తడిసిన ధాన్యం... కొనుగోలు చేస్తామని ఆర్డీఓ హామీ







**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ మండలం పల్లెపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో ఐకేపీ సెంటర్‌లో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఈ విషయం తెలిసిన భువనగిరి ఆర్డీఓ గ్రామానికి చేరుకుని తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆర్డీఓ, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరశురాములు, గ్రామ రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల వద్ద ప్రోమో రన్ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఆయన సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఈసీ మెంబర్ రాఘవ్, నల్గొండ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రసాద్, డాక్టర్ పుల్లారావు లతో




కలిసి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి ఈనెల మే 3న నిర్వహించనున్న నల్గొండ ప్రోమో రన్ కు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలోని 10 జిల్లాలలో తెలంగాణ రన్ పేరున 2కే, 5 కే రన్ లను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ రన్ ద్వారా సొసైటీలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడం, తెలంగాణ స్ఫూర్తిని కల్పించేందుకుగాను ఈ రన్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మే 3 న ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ నల్గొండ ప్రోమో రన్ ను ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.



# రహదారి భద్రత నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని అక్కడ చేపట్టిన భద్రత చర్యలు, కట్టంగూరు- నల్గొండ రహదారిపై బ్లైండ్ స్పాట్ వద్ద చెట్ల కొమ్మలు తీసివేయడం, చిట్యాల రైల్వే బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరగకుండా చేపట్టిన చర్యలు, సమ్మక్క సారలక్క వై జంక్షన్ వద్ద తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్, నేతాజీ సర్కిల్ వద్ద పెద్ద గుంత కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే సంబంధిత రహదారుల సంస్థ ప్రమాదాలు జరగకుండా గుంతను పూడ్చి వేయాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని, 15 రోజులలో సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. నకిరేకల్ నరేష్ హోటల్ వద్ద రహదారిపై ప్రమాదాలు జరగకుండా చూడాలని, ముఖ్యంగా రేడియం స్టడ్స్, డంబుల్స్ స్ట్రిప్స్ వేయాలని చెప్పారు. అన్ని పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులతో పాటు, 100 మీటర్ల అటు,ఇటు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ



డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు. నాగార్జునసాగర్ బీసీ హాస్టల్ వద్ద ప్రమాదాలు జరగకుండా పాఠశాల జోన్ బోర్డు ఏర్పాటుతోపాటు, దంబుల్ స్ట్రిప్స్ పెట్టించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలపై పిల్లలకు అవగాహన కల్పించేందుకుగాను చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణ వేణి,తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృత అవగాహన కల్పించాలి

## జిల్లాలోకి మత్తుపదార్థాలు వచ్చేందుకు ఆస్కారం ఉన్న నెట్ వర్క్ ను గుర్తించి అడ్డుకట్ట వేయాలి

## జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, జిల్లాలోకి మత్తుపదార్థాలు వచ్చేందుకు ఆస్కారం ఉన్న నెట్ వర్క్ ను గుర్తించి అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మత్తుపదార్థాల నివారణకై ఉద్దేశించి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి "ఎన్ కార్డు" సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్తుపదార్థాల నిర్మూలనలో భాగంగా అన్ని పాఠశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటుతో పాటు, అవగాహన సమావేశాలు నిర్వహించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టళ్లు, కళాశాలల్లో మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని హాస్టళ్లలో "సే నోటు డ్రగ్స్" బ్యానర్లు ఏర్పాటు చేయాలని, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అన్ని రకాల మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. కాగా గత మార్చిలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా కార్యాచరణ ఆమలును ఆయన సమీక్షించారు. జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు స్థానిక దాతల సహకారం తీసుకోవాలన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా పాఠశాలల్లో ఫర్నిచర్, కంప్యూటర్లు దొంగతనానికి గురికాకుండా స్థానిక శానిటేషన్ కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా 98.47 ఉత్తీర్ణత సాధించి పదో స్థానంలో నిలవడం పట్ల ఆయన విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు. ఉత్తీర్ణత సాధించలేకపోయిన 1.5 శాతం పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాస్ చేయించాలని, పాసైన విద్యార్థులందరూ ఖచ్చితంగా ఇంటర్మీడియట్ లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ బాధ్యతను డిఇఓ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తీసుకోవాలన్నారు. ఇటీవల నమోదైన మత్తుపదార్థాల కేసులను పరిశీలిస్తూ నల్గొండ డివిజన్లో 15 కేసులు నమోదయ్యాయని, నల్గొండ నార్కెట్ పల్లి లో




మత్తు పదార్థాలకు సంబంధించిన నెట్వర్క్ ను చేదించి అడుకట్ట వేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఈవిల్ టీమ్స్ ను ఆక్టివేట్ చేయాలని, సోర్స్ నెట్వర్క్ ను గుర్తించి చేదించాలని ఆదేశించారు. ఏఎస్పీ రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ వాణి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ -- ఎస్ఎస్సీ ఫలితాల్లో ఘన విజయం

**మునగాల ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి**

మునగాల మండలంలో విడుదలైన మార్చి--2026 ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం తీసుకున్న శ్రద్ధ కలిసివచ్చి ఈ విజయానికి కారణమయ్యాయి. ఈ ఫలితాల్లో శ్రావణి 555 మార్కులు సాధించి పాఠశాలలోనే కాకుండా మండలంలోనూ అగ్రస్థానంలో నిలిచింది. వి. వెంకట నాగ చైతన్య 548 మార్కులతో ద్వితీయ స్థానం, ఎమ్.డి. ఫరహాన్ 547 మార్కులతో తృతీయ స్థానం సాధించి ప్రతిభను చాటుకున్నారు. అలాగే జి. మేఘన 532, చి. స్నిగ్ధ మీనా 531 మార్కులు సాధించి ఉన్నత స్థానాల్లో నిలిచారు. ఇక ఎ. రోహిత్ 529, పి. రాజేశ్వరి 528, బి. రూప 524, ఎ. అభినయ్ 522 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారు. జి. ప్రేమ్ కుమార్ 512, బి. శరణ్య 511, కె. నిషి 511, చి. రాఘవ 508, జె. త్రివేణి 502 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. పాఠశాల విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రజ్ఞ హై స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తుండగా, ఈ సంవత్సరం సాధించిన ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ప్రతిబింబిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, కష్టపడి చదివే తత్వం, ఉపాధ్యాయుల సమర్థమైన బోధన ఈ విజయానికి ప్రధాన కారణాలని వారు పేర్కొన్నారు. మొత్తంగా ఈ ఫలితాలు ప్రజ్ఞ హై స్కూల్‌కు గౌరవాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా, మునగాల మండల విద్యా రంగంలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచాయి.

# టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

నాంపల్లి, ఏప్రిల్,29(ప్రజా జ్యోతి):బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు..600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాలకు చెందిన కర్నాటి భువన 567, వల్లపు శ్రీజ 567 ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకు మరియు మారపాకుల జశ్విత 562 మార్కులు మండల రెండవ ర్యాంక్ సాధించి గాంధీజీ విద్యార్థులు సత్తా చాటారు.51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, 51మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి,100 శాతం ఫలితాలను సాధించారు. మండల ప్రథమ స్థానంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతిభలో కొదవలేదని , మట్టిలో మాణిక్యాలు అని నిరూపించారు. స్థానిక స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు 93 మందికి గాను 79 ఉత్తీర్ణత సాధించగా 14 మంది ఫెయిలై 85 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో 97 మంది విద్యార్థులకు గాను 95 మంది ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు పేలై 98% ఉత్తీర్ణత పొందారు.



జడ్.పి.హెచ్.ఎస్ పసునూరు లో 45 మంది విద్యార్థులకు గాను 43 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇద్దరు ఫెలై 96% ఉత్తీర్ణత పొందారు.కేజీబీవీలో 45 మంది విద్యార్థులకు గాను 44 మంది ఉత్తీర్ణత సాధించి ఒక్కరు ఫెలై 98% ఉత్తీర్ణత పొందారు అలాగే జడ్.పి.హెచ్.ఎస్ ముష్టిపల్లిలో 20 మంది విద్యార్థులకు గాను 20 మంది ఉత్తీర్ణత పొంది వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 10వ,తరగతి ఫలితాలలో విజయ,దుందుభి మోగించిన ప్రెసిడెన్సీ విద్య సంస్థలు




భువనగిరి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణంలో,విద్యా రంగంలో,విశిష్ట స్థానం సంపాదించిన ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్,స్కూల్స్ఈ సంవత్సరం,10వ,తరగతి ఫలితాల్లో మరోసారి అద్భుత విజయాన్ని,నమోదు చేసి అగ్ర స్థానంలో నిలిచింది.ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితా లతో,పట్టణంలో ముందం జలో నిలవడం సంస్థప్రతిష్టను మరింత పెంచిందని ప్రెసిడెన్సీవిద్యాసంస్థల చైర్మన్ తీగల జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,ఈ విద్యా సంవత్సరంలో మా విద్యార్థు లు అసాధారణ ప్రతిభ కనబరిచి 100%ఉత్తీర్ణత సాధించడం,మా పాఠశాల కే గర్వకారణమని అన్నారు.ఈ ఫలితాల్లో భాగంగా గరిష్టంగా 581,మార్కులు సాధించిన విద్యార్థిని శ్రావ్య పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభా కాంక్షలు తెలిపారు.అదే విధంగా సాత్విక్ 571,ఆశ్రీత 564,సపుర 563,సాత్విక 563,ధనలక్ష్మి 552,టి,శ్రీనిధి 552,మార్కులు ఉమయ్ మా ఫాతిమా 542, సాధించారని తెలిపారు. అలాగే 550, మరియు 500, మార్కులు పైగా 35,మంది విద్యార్థులు సాధించారని అన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఆధునిక బోధన పద్ధతులు,నిరంతర పరీక్షలు, వ్యక్తిగత శ్రద్ధ,మరియు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం ప్రెసిడెన్సీ విద్య సంస్థల విజయానికి మూల స్థంభాలు.ఉపాధ్యా యుల అంకితభావం,తల్లిదండ్రుల విశ్వాసం,మరియువిద్యార్థుల కృషి కలిసి ఈ అద్భుత ఫలితాలను సాధించినందుకు గర్వ పడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభకనబరిచిన,విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం హృదయ పూర్వక అభినం దనలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలనిఆకాంక్షించారు..ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు అకాడమిక్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో "అక్షర" విద్యార్థుల ప్రతిభ

**మోత్కూరు, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**

పదవ తరగతి ఫలితాలలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్లు ఎం.రాజిరెడ్డి, ఎం.శివాని తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో పదవ తరగతి చదివిన 41 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని తెలిపారు. ఈ పదవ తరగతి పరీక్షల్లో తాము 100% రిజల్ట్ రాబట్టామని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులైన కె.రాధ (579/600 మార్కులు ), డి.అర్చన (575/600 మార్కులు), కె.సాయి సూరజ్ (572/600 మార్కులు), ఎస్. స్వాతిక (560/600 మార్కులు), డి.సాయినాథ్ (556/600 మార్కులు), బి .సిరి (552/600 మార్కులు), ఎస్ .సృజన (552/600) మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# తుంగతుర్తి మండలం లో పదవ తరగతిలో 99.77 ఉత్తీర్ణత

**తుంగతుర్తి, ఏప్రిల్ 29, (ప్రజా జ్యోతి):**

బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తుంగతుర్తి మండలంలో 99.77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పదవ తరగతి వార్షిక పరీక్షలకు 454 మంది విద్యార్థులు హాజరుకాగా 453 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మండల పరిధిలోని గొట్టిపర్తి (94 శాతం) జిల్లా పరిషత్ పాఠశాల మినహా అన్ని పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన వెలుగు లికిత 569 మార్కులు , ద్వితీయ స్థానం మేరీ మదర్ పాఠశాలకు చెందిన షేక్ యాసిన్ 556 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాలు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు

భువనగిరి ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు,సాధించిన విజ్ఞాన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు యాదాద్రి,భువనగిరి జిల్లా భువనగిరి,పట్టణంలోని విజ్ఞాన్,హై స్కూల్ చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డి మాట్లాడుతూ,పాఠశాలను 2010లో,స్థాపించి నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణ విద్యా బోధన చేస్తూ తనదైన శైలిలో,జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు.బుధవారం రోజున 10వ,తరగతి ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించిన ఎస్.సాయి మాధవ్ 581/600 ప్రభంజనం సృష్టించారని తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను 31,వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ శఫీక్ అహ్మద్,30 వార్డు కౌన్సిలర్ లయిక్ అహ్మద్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గం ఎంచుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు 69మంది విద్యార్థులలో 43 మంది 500




పైగా మార్కులు సాధించారని,26 మంది విద్యార్థులు 400 మార్కులు సాధించారాని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఈ విద్యా సంవత్సరంలో మంచి ర్యాంకులు సాధించామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల సురేందర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్స్ అపర్ణ,స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చైన్ స్నాచర్ ను పట్టుకున్న 1 టౌన్ పోలీసులు

## 4తులాల బంగారం, బైకు,మొబైల్ స్వాదీనం

మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో చైన్ స్నాచింగ్ కేసును వన్ టౌన్ పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేధించి నిందితుడిని అరెస్ట్ చేసి,అతని వద్ద నుండి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను బుధవారంమిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు వన్ టౌన్ స్టేషన్‌లో మీడియాకువెల్లడించారు. ఈ నెల 27న మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంప్రదాయ క్యాటరింగ్ హోటల్ బజార్లో ఒక మహిళ కాలినడకన వెళ్తుండగా, సూర్యాపేట జిల్లా,మేళ్లచెరువు మండలం, రేవూరు గ్రామానికి చెందిన జాజం గోపీచంద్ అనే దుండగుడు ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సిఐఎం నాగభూషణరావు ఆధ్వర్యంలో విచారణను వేగవంతం చేశారు.స్థానిక సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు,సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించి నిందితుడి కదలికలను గుర్తించారు.నిందితుడిని అదుపులోకితీసుకున్నారు. నిందితుడు నుంచి నాలుగు తులాల బంగారు గొలుసు, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో ఉంటూ ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. జల్సాలకు బానిసైన అతడు ఇటీవల కారును కిరాయికి తీసుకుని వెళుతూ, యాక్సిడెంట్ చేయడంతో కారు డ్యామేజ్ అయిందని, దాదాపు రిపేరుకు రెండు లక్షల ఖర్చు అవుతుందని తెలిసి ఈజీగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనం చేసేందుకు పూనుకున్నాడని దానిలో భాగంగా ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేస్తూ బంగారం దొంగిలించాడని తెలిపారు. నేరం జరిగిన అతి తక్కువ సమయంలోనే చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న వన్ టౌన్ సి ఐ, ఎస్ ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం,పోలీసు బృందం నల్ల గంతుల శ్రీను, గద్దెల హుస్సేన్, వీరబాబు,నరసింహ ప్రసాద్ లను డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మహిళలు, ప్రజలు




అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్లు అద్దెలకిచ్చేవారు అద్దెకు తీసుకుంటున్న వారి ఆర్థిక స్తోమతను, డ్రైవింగ్ నైపుణ్యాన్ని పూర్తిగా అంచనా వేసి కార్లు అద్దెకు ఇవ్వాలని కోరారు. ఇటీవల కొందరు యాక్సిడెంట్లు చేస్తుండగా మరికొందరు కార్లను అక్రమాలకు వినియోగిస్తున్నారని, ఇంకొందరు కిరాయికి తెచ్చిన కార్లను కుదువ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని వీటిని కట్టడి చేసేందుకు కార్లు కిరాయిలకు ఇచ్చేవారు జాగ్రత్త వహించాలని సూచించారు.

# వడగండ్ల వానతో రైతులు కష్టాల్లో... తక్షణ సహాయం లేకపోతే ఆందోళనలు:

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఫైర్

**ఆత్మకూరు, ఏప్రిల్ 29: (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. పల్లెపాడు, పారుపల్లి తదితర గ్రామాల్లో వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యానికీ సరైన మద్దతు ధర



కల్పించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున తక్షణ సహాయం అందించాలని కోరారు. మద్దతు ధర ప్రకటించినప్పటికీ, గింజ కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. రైతు సంక్షేమం పేరుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, "రైతు బంధు" పథకం అమలులో లోపాలున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మందాడి రామకృష్ణారెడ్డి, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, సర్పంచ్ సుంకరి మంజుల పరశురాములు, కాలే మల్లేష్, లగ్గాని రమేష్, బూడిద రాములు తదితరులు పాల్గొన్నారు.



# పదిలో సత్తా చాటిన విద్యార్థులు

చింతలపాలెం, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : పదో తరగతి (ఎస్ ఎస్ సి) ఫలితాలలో చింతలపాలెం మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మండల వ్యాప్తంగా మొత్తం 244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 240 మంది ఉత్తీర్ణత సాధించి 98.36 శాతం ఫలితాలను నమోదు చేశారు. మండల స్థాయిలో టాపర్లుగా ఏ. వర్షిణి (578), బి. సంజన (574), ఎం. ప్రవణి (574), ఏ. వాసు నాయక్ (573), ఆర్. భవజ (568) నిలిచారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు కూడా విశేష ఫలితాలను సాధించాయి. మొత్తం 108 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 104 మంది ఉత్తీర్ణత సాధించి 96.30 శాతం ఫలితాలను నమోదు చేశారు. జడ్పీహెచ్ఎస్ వెంకటనరసింహాపురం, కేజీబీవీ చింతలపాలెం పాఠశాలలు 100 శాతం ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందాయి. జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం 97.37 శాతం, జడ్పీహెచ్ఎస్ తమ్మవరం 87.50 శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో దానవత్ భవానీ (జడ్పీహెచ్ఎస్ వెంకటనరసింహాపురం) ఇంగ్లీష్ మీడియం 561 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా డి. శ్రావ్య తెలుగు మీడియం (525), మునగ కావ్య (522), వేదమల్లిక (521) ప్రతిభ చాటారు. ప్రైవేటు పాఠశాలలు అరుణోదయ హైస్కూల్, కేరళ ప్రైమరీ స్కూల్, ఎస్.ఎం.టి సీతా మెమోరీయల్, డి.ఏ.వి శ్రీ విష్ణు విద్యానికేతన్, సెయింట్ ఆన్స్ హైస్కూల్ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయుల కృషి, మెరుగైన వసతులు, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల ప్రజలు, అధికారులు అభినందించారు.

# పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన జయ

**కోదాడ టౌన్,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తూ ప్రభంజనం సృష్టించారు. బుధవారం పాఠశాల కరస్పాండెంట్ జయ వేణు గోపాల్ మాట్లాడుతూ పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 149 మంది విద్యార్థులూ 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ ఫలితాలలో 10 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించగా, 24 మంది 560 పైగా, 48 మంది 550 పైగా మార్కులు సాధించారు. మొత్తం 124 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి జయ పాఠశాల సత్తా చాటారు అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో టి శ్రీజ రెడ్డి 593 మార్కులతో మొదటి స్థానం సాధించగా, ఎస్.కె. హీరా తన్వీర్ 588 మార్కులతో రెండవ స్థానం, ఎమ్. త్రినయని 579 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, కృషి చేసిన అధ్యాపక బృందం, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..



# గడ్డం దశరథ గౌడ్‌ను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు (ఎం): మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడును ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో



విశ్రాంతి తీసుకుంటున్న దశరథ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న బిక్షమయ్య గౌడ్, ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ జిల్లా నాయకులు కోరభిక్షపతి లోడి శ్రీను చుంచు నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాలకవీడు కేజీబివి లో పదిలో 100% ప్రతిభ

**పాలకవీడు, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ):**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ పాలకవీడు పాఠశాల విద్యార్థులు 100% పరీక్ష ఫలితాలు సాధించారు. 49 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా 49 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు ఆర్ అంజలి 530, కే.యామిని, అక్షిత 529 మార్కులు సాధించారు. 16 మంది బాలికలు 500 పైగా మార్కులు సాధించారు. 100% పరీక్ష ఫలితాలు సాధించినందుకు స్పెషల్ ఆఫీసర్ బి సుజాత హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు, 100% ఫలితాలు సాధించిన బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పది ఫలితాలలో ఆకాంక్ష ప్రభంజనం

**హాలియా,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**

పాఠశాల విద్యలో అత్యున్నత లక్ష్యంగా భావించే ఎస్ ఎస్ సి 2026 ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పరీక్ష ఫలితాలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించి మండలంలోనే కాకుండా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో ఖ్యాతిని పెంచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మారుపాకుల తరుణ్ 583 నియోజకవర్గ ర్యాంకు సాధించాడు.బోల్లెపల్లి మణికంఠ 580 వి.వర్కాల చంద్రకాంత్ రెడ్డి 577 ఆర్.దినేష్ 573 గగ్గినపల్లి విరజిత్ రెడ్డి,రమావత్ వికాస్,నడ్డి తనుశ్రీ 570 సీహెచ్ చైత్ర 565, జంపాల రమ్య శ్రీ 562 మార్కుల తో మెరిశారు.30 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు.మొత్తంగా 59మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణ ప్రణాళిక బద్ధమైన బోధన అధ్యాపకుల అంకిత భావం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇట్టి ఫలితాలను సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

# జనాభా గణన మొదటి బ్యాచ్ ముగింపు సమావేశం

**పాలకవీడు, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండలంలో నిర్వహించిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం లో తహసీల్దార్ పోలే కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు జనాభా గణన కార్యక్రమంలో ప్రతి అంశాన్ని పూర్తిగా అర్థం చేసుకుని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే ఈ కీలక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, ఈరోజు నిర్వహించిన ఫీల్డ్ ట్రైనింగ్ కార్యక్రమంపై ఉపాధ్యాయులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్ఓ విజయ, మాస్టర్ ట్రైనర్లు నల్ల



శ్రీనివాసులు, షేక్ యూసుఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పంచాయితీ కార్మికుడు మృతి

**దామరచర్ల, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రమైన దామరచర్ల గ్రామపంచాయతీ కార్మికుడు ముడుసు సైదులు (40) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాయి దుర్గ నగర్ సమీపంలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తు చేస్తుండగా, పొరపాటున విద్యుత్ షాక్ గురికావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని సమాచారం. మృతునికి భార్య వెంకటరమణ, కుమారుడు గోపి,కుమార్తె రేవతి ఉన్నారు. మరో రెండు రోజుల్లో గ్రామంలో ముత్యాలమ్మ జాతర పెద్ద ఎత్తున జరగనున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి



సౌకర్యం అందించే క్రమంలో ప్రమాదవశాత్తు సైదులు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సంఘటనపై భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఉపాధి కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

**- నార్కట్ పల్లి, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ):**

కేంద్రంలోనిమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బలహీనపడుతూ రాబోయే రోజుల్లో ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేయడం కోసం మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే వి బి జీ రాంజీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు.నార్కట్ పల్లి మండలంలోని ఎడవల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్న అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులు వడదెబ్బతో పిట్టల రాలిపోతున్నారని వారి కుటుంబాలను ఆదుకోవడం కోసం ఉపాధి కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించి మరణించిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వలసలను నివారించే కరువులో వ్యవసాయ కార్మికుల్ని ఆదుకోవడం కోసం పని గ్యారంటీ పథకం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించడం ద్వారా 2005లో వామపక్షా మద్దతుతో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ వన్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది ఫలితంగా గ్రామీణ పేదల బ్రతుకుల్లో ఆర్థికవేసులుబాటు కలిగిందని కూలి రేట్లు పెరిగాయి పనిచోట అనేక సౌకర్యాన్ని కల్పించడం జరిగింది పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని 2014 నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి రోజురోజు బడ్జెట్లో కోతలు విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటటువంటి చర్యలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూనుకుందని ముఖ్యంగా 30 కోట్ల మంది ఉపాధి కార్మికులకు పని కల్పించాలంటే కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయల కేటాయించాల్సిన అవసరం ఉంది అలా కేటాయించకుండా 63 వేల కోట్ల రూపాయలు కేటాయించి చేతులు దులుపుకున్న దుస్థితి స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. ఈ దేశంలోని కోట్లాదిమంది ఉపాధి కార్మికుల బ్రతుకులను అపహాస్యం చేసేటటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదని ముఖ్యంగా రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానం పనిచోట నీడ నీరు కల్పించకపోవడం అలాగే పని చేసిన తర్వాత వారానికి ఒక రోజు ఎంత కూలి పడుతుందని విషయం తెలవడానికి ప్లేసిప్పులను ఇవ్వాల్సి ఉండగా వాటిని తీసివేయడం జరిగిందని అనేక రకాలైన ఆంక్షలు విధించడం మూలంగా రోజు కూలి 3శ7 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తే ఎక్కడ కూడా అమలు నోచుకోలేదని అలాగే ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ మరో పక్క కోట్లాదిమంది ప్రజలకు పని కల్పించే చట్టాలను తుంగలో తొక్కడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలోకి యాంత్రికరణ వచ్చిన తర్వాత వ్యవసాయ కార్మికులకు పనులు పూర్తిగా తగ్గిపోయాయని గ్రామాల్లో పనులు లేక అనేకమంది పేదలు పొట్ట చేత పట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి కుటుంబాలను వదిలేసి జీవిస్తున్నారని ఇవన్నీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అగుపడటం లేదా అని ఆయన ప్రశ్నించారు.



# జడ్పీహెచ్ఎస్ కొండమల్లేపల్లి ప్రతిభా ప్రదర్శన

## 99% ఉత్తీర్ణతతో మండలానికి గర్వకారణం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్29,(ప్రజాజ్యోతి):**




కొండమల్లేపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ (గ్రాను) పాఠశాల ఈసారి రాజ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి అందరి ప్రశంసలు పొందింది. మొత్తం 198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 196 మంది ఉత్తీర్ణులై 99 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం. ఈ ఫలితాల్లో అత్యధికంగా ఒక విద్యార్థి 565 మార్కులు సాధించగా, మరో 20 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచింది. ప్రభుత్వ పాఠశాల నుంచి ఇలాంటి ఫలితాలు రావడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది. ఈ విజయంపై మండల విద్యాధికారి (ఎంఈఓ) నాగేశ్వరరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. అలాగే ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో జిల్లా స్థాయిలో కూడా కొండమల్లేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. పాఠశాల మరింత అభివృద్ధి సాధించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 10వ తరగతి ఫలితాల్లో సాయి సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మల్లెపల్లి మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. గొల్లూరి సహస్ర 582 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. డి. సిరి చందన 574, ఎన్. సాత్విక్ 572, ఎన్. చరణ్ 571 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు హాజరైన 92 మందిలో 54 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యం అభినందనలు తెలిపింది. పాఠశాల కరస్పాండెంట్ చిట్టెడిట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

**తుంగతుర్తి, ఏప్రిల్ 29, (ప్రజా జ్యోతి):**

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొనతం భాగ్యమ్మ (70) తన కుమారుడు మరణించడంతో కోడలితో నివసిస్తుంది. తనకున్న వ్యవసాయ పొలాలను కౌలుకు ఇచ్చి జీవనాధారం గడుపుతుంది ఈ క్రమంలో మంగళవారం ఉదయం తన ఇంట్లో మంచంలో అనుమానాస్పదంగా మృతి చెందింది. దీంతో కోడలు అయిన మధురవాణి సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఉన్న మృతురాలి కూతురైన ఉప్పు శోభారాణి కి మృతి చెందిన విషయం తెలియపరిచింది. గ్రామానికి వచ్చిన ఆమె దహన సంస్కారాలు చేసే క్రమంలో స్నానం చేపిస్తుండగా ఒంటిపై గాయాలు కనబడడం తో తన తల్లి మరణం పై అనుమానం కలగగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నేత తొర్ర విష్ణు

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

స్థానికంగా పేద కుటుంబానికి అండగా నిలుస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు 20,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను కుమార్తె వివాహం సందర్భంగా ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తొర్ర విష్ణు గారు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తోడ్పాటు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద్, మండల కాంగ్రెస్ నాయకులు కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్ధులు గౌడ్, తిరునగరి యాదగిరి స్వామి, నోముల యాదగిరి, కోరే మల్లేష్, చెరుకు శ్రీను, మురారిశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల గళాన్ని అణిచేందుకు ప్రభుత్వం కుట్ర ఎంజీయూ విద్యార్థి నాయకుడు నవీన్ అరెస్ట్..

నార్కట్ పల్లి, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి): పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని అదేవిధంగా తెలంగాణ విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు డిగ్రీ కాలేజ్ బందు పిలిపించిన నేపథ్యంలో ఉదయం తెల్లవారుజామున నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ ని అరెస్టు చేసి నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు విద్యార్థులు ఉద్యమాలను ఆపలేవని రేవంత్ రెడ్డి సర్కార్ గద్దె దిగే రోజులు ముందున్నాయని వారు పేర్కొన్నారు. విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే




తెలంగాణలో ఎక్కడ తిరగవుని ఇవ్వమని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారి వెంట నార్కట్పల్లి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పుల్లెంల వెంకట్ గౌడ్ కూడా ఉన్నారు.

# పద్ది ఫలితాల్లో 'గ్రీన్ గ్రోవ్' సత్తా.. మార్కుల వేటలో విద్యార్థుల హవా!

చౌటుప్పల్, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ) పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సరికొత్త చరిత్ర సృష్టించారు. బుధవారం విడుదలైన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు భారీ మార్కులతో సత్తా చాటి సంస్థ పేరును నిలబెట్టారు. అక్షర్ 585 మార్కులతో టాపర్గా నిలవగా, సహస్ర 581 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. జయచంద్ర 570 మార్కులు, అజయ్ 569 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల విజయానికి నిరంతర కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ప్రధాన కారణమని సంస్థ చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమన్నారు. విజేతలైన విద్యార్థులను ఉపాధ్యాయులు, సాదుపల్లి లక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఫలితాల ప్రకటనతో సంస్థలో సంబరాల వాతావరణం నెలకొంది.

# పిల్లల లేని దంపతులకు దత్తతపై అవగాహన

నాంపల్లి, ఏప్రిల్,29(ప్రజా జ్యోతి);మండలంలోని పసునూరు అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ మంజుల, ప్రసన్న పిల్లల దత్తత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు లేనటువంటి దంపతులు బంధువుల,



పరిచయస్తుల వారి పిల్లలను ఇష్టానుసారంగా తీసుకుంటే కొన్ని సందర్భాల్లో న్యాయపరమైన చిక్కులు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కారా ఆన్లైన్ విధానం ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడానికి సులభమైనటువంటి పద్ధతి అని తెలిపారు. ఇందులో ఎలాంటి చిక్కులు లేకుండా సులభతరం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుమతమ్మ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో 58 పంచాయతీ రాజ్ రోడ్లు మంజూరు

**141 కిలోమీటర్లు.. 262 కోట్లు మంజూరు**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రులకు కృతజ్ఞతలు**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ (గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 58 రోడ్లకు 141 కిలోమీటర్ల దూరానికి 262 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ ప్రకటించారు. 2025 –26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా 25 కిలోమీటర్ల బీటీ రోడ్లకు 37 కోట్లు, మరో 13 సి ఆర్ ఆర్ రోడ్ లు మంజూరు అయినట్టు తెలిపారు. ఈ రోడ్ల తో గ్రామాలలో రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుందని తెలిపారు. రోడ్లను మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు జక్కలి ఐలయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# దేవరకొండలో బీఆర్ఎస్వీ ఆందోళన నేతల అరెస్టు

**దేవరకొండ,ఏప్రిల్29,(ప్రజాజ్యోతి):**

దేవరకొండలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం (బి.ఆర్.యస్.వి) ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, రాష్ట్ర నాయకుడు వేముల రాజును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు కౌన్సిలర్ పొట్ట మధు, నేనావత్ నాగార్జున నాయక్ను కూడా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. పేద విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టులు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా వేముల రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడంలేదని విమర్శించారు. ఇదిలా ఉండగా, వేముల రాజు అరెస్టును దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఖండించారు.



ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాయకులను ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్ట్ చేసి అణిచివేయాలని చూస్తోందని ఆయన విమర్శించారు.

# నడిరోడ్డుపై గుంతలు ప్రయాణికుల అవస్థలు

నాంపల్లి, ఏప్రిల్ ,29(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వాన వల్ల ప్రధాన రహదారి గుంతలుగా మరి నిండా నీళ్లు చేరడం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వానలు పడగానే గుంతలు పడటం నీళ్లు నిండా నిలవడం పరిపాటుగా మారుతుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పెద్ద గుంతలు పడటం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు అదే రోడ్డుపై ప్రయాణిస్తుంటారు.



అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారిపై గుంతలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన కొండా లోహిత

నేరేడుచర్ల ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ) నేరేడుచర్ల మండలం సోమవరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మండల స్థాయిలో కొండా లోహిత అత్యధిక మార్కులు 558 సాధించి ప్రథమ స్థానం లో నిలిచింది మరియు గుగులోతు లక్ష్మి 545, మాలోతు శ్రావణి 530 మార్కులు సాధిచారు అని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ పాస్ కావడం చాలా సంతోషంగా ఉందని అత్యంత మార్కులు సాదించిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండల టాపర్ గా ఆర్ పి ఆర్ పి గురుకుల పాఠశాల విద్యార్థిని

**తుంగతుర్తి, ఏప్రిల్ 29,(ప్రజా జ్యోతి):**

బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ పి ఆర్ పి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని వెలుగు లిఖిత 569 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. రెండవ స్థానంలో మేరీ మదర్ పాఠశాలకు చెందిన షేక్ యాసిన్ 556 మార్కులు సాధించింది. వీరిని ఎంఈఓ బోయిని లింగయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

# సీతా మెమోరియల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో**

**మండల టాప్ సాధించిన వర్షిణి**

చింతలపాలెం, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో చింతలపాలెం మండలానికి చెందిన అంజనీ సిమెంట్ కు చెందిన శ్రీమతి సీతా మెమోరియల్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆదిమూలం వర్షిణి 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించగా, భూమిరెడ్డి సంజన 574 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో ఈ విజయాన్ని సాధించడం విశేషం. వీరి విజయంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానిక పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల చైర్మన్ ఎన్. వెంకట్ రాజు, సెక్రటరీ శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు పి.జె. థామస్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి జైలు శిక్ష, జరిమానా

మునగాల ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి

29-04-2026న కోదాడ సెకండ్ అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జకియా సుల్తానా రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానా విధించారు. కేసు వివరాల్లోకి వెళితే ఈనెల 23-10-2017న రాత్రి సుమారు 7:15 గంటల సమయంలో ఆకుపాముల గ్రామానికి చెందిన తాళ్లపాక సత్యం (తండ్రి: వీరయ్య) తన స్నేహితుడు వీరబాబు తో కలిసి కోదాడ వైపుకు సర్వీస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారు. సుమారు 7:30 గంటల సమయంలో కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన కందుల శ్రీను (తండ్రి: రామయ్య) తన కోడిగుడ్ల లోడ్‌తో ఉన్న గూడ్స్ ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా, లైట్లు లేకుండా నడుపుతూ వచ్చి వారిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తాళ్లపాక సత్యం అక్కడికక్కడే మృతి చెందగా, వీరబాబు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై మృతుడి అన్న తాళ్లపాక శ్రీను మునగాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై గడ్డం నగేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. అనంతరం నిందితుడు కందుల శ్రీను పై కోదాడ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు దోషిగా తేలడంతో, జడ్జి




శ్రీమతి జకియా సుల్తానా ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానా విధించారు. ఈ కేసులో ప్రభుత్వ తరపున ఏపీపీ శ్రీమతి కారింగుల కళ్యాణి వాదనలు వినిపించగా, మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ మరియు కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీను సాక్షులను సమయానికి హాజరు పరిచి సహకరించారు. కేసు విజయవంతంగా పూర్తిచేసినందుకు కోదాడ డీఎస్పీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత పోలీసు సిబ్బందిని అభినందించారు.

# వృద్ధురాలిపై దాడి... బంగారం చోరీ..






మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు వృద్ధురాలిపై దాడి చేసి బంగారం అపహరించిన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బైసాని లక్ష్మమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా ఇరువురు గుర్తుతెలియని దుండగులు ఆమెపై దాడి చేసి 17 గ్రాముల బంగారు వస్తువులు అపహరించుకుపోయారు. కాగా గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వెళుతున్నట్లు గా సీసీ కెమెరాలు రికార్డ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. వారే ఈ చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ పీ ఎన్ డి ప్రసాద్ తెలిపారు.

# నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో వాహనాల తనిఖీలు

మునగాల, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో బాలల భద్రత, డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో బస్సులు, ఆటోలు, ఇతర రవాణా వాహనాలను ఆపి తనిఖీ చేయగా, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. అనుమానాస్పద వాహనాలను సోదా చేసి డ్రగ్స్ తరలింపును అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ వ్యసనం ప్రమాదకరంగా




పెరుగుతోందని, యువత భవిష్యత్తు దెబ్బతింటోందని అన్నారు. పిల్లలు, యువతను డ్రగ్స్ నుండి దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేసి డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు

# పదిలో మెరిసిన కస్తూరిభా ఆణిముత్యాలు

మర్రిగూడ,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ):

బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మర్రిగూడ కస్తూరిభా ఆణిముత్యాలు మెరిశారు. మర్రిగూడ కస్తూర్బా విద్యార్థినిలు గంట అనూష 600 మార్కులకు గాను 531 కి సాధించిన పాఠశాల మొదటి స్థానంలో, అమోతు శివాని 600 మార్కులకు గాను 503 సాధించి పాఠశాలలో రెండవ స్థానంలో నిలిచారు.కస్తూరిభా పాఠశాల ఎస్.ఓ జ్యోతి విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కస్తూరిభా పాఠశాలను నిరుపేద విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.సకల సౌకర్యాలతో కస్తూరిభా పాఠశాల ఉందని,కార్పొరేట్ కు పాఠశాలకు దీటుగా విద్యాబోధన చేస్తున్నామని ఆమె తెలిపారు.నిరుపేద విద్యార్థినిలు ఈసదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# పదవ తరగతి ఫలితాల్లో గ్రామీణ విద్యార్థుల ప్రతిభ.....

మోతె ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ):

నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో, శ్రీ వెంకటేశ్వర విద్యాలయం పాఠశాల మామిళ్లగూడెం విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు కైవసం చేసుకున్నారు. రాంపురం తండా గ్రామానికి చెందిన ధరావత్ నవీన్ నాయక్ అనే విద్యార్థి 546 /600 మార్కులు కైవసం చేసుకున్నాడు. పాఠశాలలో సుమారుగా 10 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. వారి వివరాలు షేరు పూజిత 527 మార్కులు, భూక్యా కార్తీక్ 527 మార్కులు, జాన్ పాల్ 517 మార్కులు, శ్రీనిధి 516, శ్యామ్ ప్రసాద్ 509 మార్కులు, సాధించడం జరిగింది.
గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి సరైన రీతిలో తర్ఫీదు ఇచ్చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల యొక్క లక్ష్యం అని పాఠశాల కరస్పాండెంట్ గా జానిమియా గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. అంతేకాదు ఈ విద్యా సంవత్సరం పరీక్ష రాసిన 25 మంది విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందని కరస్పాండెంట్ జానిమియా గారు తెలియజేశారు.
పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అబ్దుల్ ఆజాద్ గారు మాట్లాడుతూ కేవలం 10వ తరగతి ఫలితాల్లోనే కాదని, ఈ విద్యా సంవత్సరం మన పాఠశాల నుంచి 24 నవోదయ సీట్లు, అలాగే తొమ్మిది మంది ఆల్ ఇండియా సైనిక్ సీట్లు సాధించి వివిధ రాష్ట్రాలకు ఎంపికయ్యారని, సుమారుగా 30 మంది విద్యార్థులు స్టేట్ సైనిక్ రుక్మాపూర్, జగద్గిరిగుట్ట, ఫైన్ ఆర్ట్స్ స్కూల్స్ కి ఎంపిక అయ్యారని, అన్ని విధాలుగా పాఠశాలను ఉత్తమంగా తీర్చిదిద్దుతూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సఫియా మహమ్మద్ మాట్లాడుతూ....ఈ విజయాన్ని పొందిన విద్యార్థులను అభినందిస్తూ, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. మండల స్థాయిలో ఉత్తమమైన మార్కులు సాధించినందుకు గాను ధరావత్ నవీన్ నాయక్ అనే విద్యార్థిని శాలువా తో సన్మానించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సయ్యద్ మియా, ఉపాధ్యాయులు వేముల రమేష్, గజ్జి సైదులు, షైక్ చాంద్ పాషా, నవ్య తదితరులు పాల్గొన్నారు.



# మే 2 న నల్గొండ జిల్లా కేంద్రంలోని "న్యాక్" కేంద్రంలో ఉమ్మడి జిల్లా మెగా జాబ్ మేళా

**జిల్లాలోని 80 కంపెనీలలో 4 వేల ఖాళీలు**

**ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువత మెగా జాబ్ మెలాను సద్వినియోగం చేసుకోవాలి**

**మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం నిర్వహించాలి**

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి**

నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మే 2న నల్గొండ జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రం లో ఉమ్మడి నల్గొండ సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేపట్టాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి ప్రత్యేక సర్వీస్ బస్సులు నడపాలని చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా వైద్యశాఖ అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది యువత జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు వచ్చే వారికి త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. విద్యుత్ అధికారులు కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో ఇంటర్ నుండి పి జి వరకు చదివిన నిరుద్యోగ యువత మాన్యుఫాక్చరింగ్, బ్యాంకింగ్, డిజిటల్ మీడియా, ఫైనాన్స్, హెల్త్ కేర్, ఐ టి, బిజినెస్ సర్వీసులు, కస్టమర్ సర్వీసులు, లాజిస్టిక్, హాస్పిటాలిటీ రంగాలలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. జాబ్ మేళా కు హాజరయ్యే నిరుదో య్యగ యువత ఫ్లైజాం://ఫ్స్ర్.వశ్రీఖఅస్తుఆఖు.ఫ్రశీజ.అఆ/జాతీఖయి జుఖుశ్రీఖుఆఖు/ వెబ్ సైట్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు






జిల్లా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా పై ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 80 కంపెనీలలో 4000ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇంకా ఇతర ఫ్యాక్టరీల్లో ఖాళీలు ఉంటే వెంటనే జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ఫోన్ నంబర్ 8074487020 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల జనరల్ మేనేజర్ సతీష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, నల్గొండ, యాదాద్రి, సూర్యపేట జిల్లాల అధికారులు పాల్గొన్నారు.



# సంస్థాన్ నారాయణపురం మండలంలో ... పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత

**584 మార్కులతో సర్వేలు గురుకుల విద్యార్థి పవన్ టాప్**

**569 మార్కులతో జెడ్పిహెచ్ ఎస్ లో గుండమల్ల అక్షిత టాప్**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి ఔరా అనిపించారు. మండల వ్యాప్తంగా 11 పాఠశాలలలో 402 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణను సాధించారు. సర్వేలు గురుకుల పాఠశాలకు చెందిన భూతం పవన్ 584 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన రామ్ దాస్ 582 మార్కులతో ద్వితీయ స్థానం, 579 మార్కులతో చందు తృతీయ స్థానం సాధించాడు. జెడ్పి ఉన్నత పాఠశాలల్లో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గుండమల్ల అక్షిత 569 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం నిలబెట్టుకున్నది. 560 మార్కులతో సర్వేలు జెడ్పి ఉన్నత పాఠశాల చెందిన దీపిక ద్వితీయ స్థానంలో నిలిచింది. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఏలే భవిత 557 మార్కులతో తృతీయ స్థానం నిలబెట్టుకున్నది. మండలంలో రెండు ప్రైవేటు పాఠశాలలు ఉండగా జనగాం పాఠశాలకు చెందిన ఆయేషా 561 మార్కులు, గుడిమల్కాపురం పాఠశాలకు చెందిన చిలువేరు మోక్ష శ్రీ 546 మార్కులు సాధించారు. మండలంలో నూరు శాతం ఫలితాలు సాధించినందుకు ఎంఈఓ గోలి శ్రీనివాస్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. గురుకుల విద్యార్థులు మండలంలో అధిక మార్కులు సాధించినందుకు ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# భక్తికొండగా - గోలనుకొండ

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

**ఆలేరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారు కూడా హాజరై ప్రత్యేక పూజలునిర్వహించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు, శ్రీ బీర్ల అయిలయ్య మరియు వారి



కుటుంబ సభ్యులు గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ విగ్రహాలు మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి, భక్తులకు దర్శనార్థం అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల మండల టాపర్ గా ఎన్ రేష్మ

**ఆలేరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షలలో ఎన్ రేష్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేట విద్యార్థిని ఏన్ రేష్మ 554 /600 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. ఆలేరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 8 ఉండగా ఐదు పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించినవి. మండల మొదటి స్థానంలో నిలిచిన రేష్మను మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి అభినందించారు.

# ఆదాయాన్ని సృష్టించే పశు సంపదను సంరక్షించుకోవాలి .. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): నేరుగా ఆదాయాన్ని సృష్టించే పశు సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. "ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని "పురస్కరించుకొని జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాతిత్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పశువుల ద్వారా మనుషుల తో పాటు, పర్యావరణ సమతుల్యం కాపాడగలుగుతామని కలెక్టర్ అన్నారు. సమాజం అభివృద్ధి చెందేందుకు పశువులు ఎంతగానో ఉపయోగపడతాయని, అలాంటి పశుసంపద జాతికి చాలా ముఖ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాంసం తినే వారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని లైవ్ స్టాక్ నాణ్యత కూడా చాలా ముఖ్యమన్నారు. లైవ్ స్టాక్ ను మనమే నిర్వహించుకోవాలని, అయితే జిల్లాలో పశు సంతతికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మే రెండవ వారంలో జిల్లాలో పెంపుడు కుక్కల దత్తత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పశువుల




ఆసుపత్రులు, సబ్ సెంటర్లలో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట టాయిలెట్లు నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 35 వేలకు పైగా కుక్కల జనాభా ఉండగా, ఒకే ఒక్క ఏబీసీ కేంద్రం ఉందని, ఇందుకు గాను మున్సిపాలిటీలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను చూడాలని ఆర్డీవో లను ఆదేశించడం జరిగిందని, పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా పశు వైద్యశాలలో ల్యాబ్ లు, టాయిలెట్లు, సౌకర్యాల అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ను ఆదేశించారు. పశువుల ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ తో పాటు, విశ్రాంత డివి ఏ హెచ్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సహాయ సంచాలకులు, డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు.



# దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుంది







## రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారశీ ఆయన నల్లగొండ పట్టణంలోని 41వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీ పార్క్లో నూతనంగా నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నల్గొండ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, మేయర్ పట్టణంలోని ప్రతి వార్డులో తిరుగుతూ పచ్చదనం, చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇలాంటి దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, కవిత, పద్మావతి కాలనీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటరమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ... జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





వర్షానికి కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. వర్ష సూచనను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని చెప్పారు. వర్షం వస్తే ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు కప్పి ఉంచాలని, అదేవిధంగా ధాన్యం కొన్న తర్వాత మిల్లులకు తీసుకువెళ్లే లారీలు, వాహనాలపై కూడా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇప్పటివరకు 50 శాతానికి మించని మండలాలు గురువారంలోగా 50% చేరుకోవాలన్నారు. అలాగే 50 నుండి 70 శాతం మధ్య ఉన్న మండలాలు వేగం పెంచాలని చెప్పారు. పెట్రోల్, డీజిల్ పై సమీక్షిస్తూ ఎక్కడ "నో" స్టాక్ బోర్డు పెట్టకుండా చూడాలని, తహసిల్దార్లు వారి పరిధిలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేసి అనవసరంగా ఎక్కువ మొత్తంలో ఎవరు పెట్రోల్ కొనకుండా చూడాలని చెప్పారు. సాదా బైనామా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, తహసిల్దార్ స్థాయిలో ఉన్న అన్ని దరఖాస్తులు ఆర్డీవో లాగిన్ కి రావాలని, ఆర్డీవోలు ప్రతిరోజు రెండు, మూడు మండలాలను సమీక్షించాలని, ఈ అంశంపై త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సమక్షించనున్న దృష్ట్యా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. దరఖాస్తులను పూర్తిగా చదివిన తర్వాత పరిష్కారం చేయాలని, అనవసరంగా తిరస్కరించవద్దని, రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామ దరఖాస్తుల పరిష్కారానికి ఇది చివరి అవకాశమని, పట్టాదారుకు మేలు జరిగే విధంగా తహసిల్దార్లు చూడాలని, సాదాబైనామ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దరఖాస్తుల పురోగతిపై వివరించారు.

# కుక్కల దాడిలో మరణించిన గొర్ల కాపరులను పరామర్శించిన ప్రభుత్వ విప్





**ఆలేరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని కంకాల బీరయ్య గొర్రె పిల్లలపై కుక్కల దాడి చేయడంతో మృతిచెందిన విషయం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఆరెగూడెం గ్రామానికి చెందిన మారబోయిన జాంగిర్ 14 గొర్రెలను కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయి అని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోట కొండూరు గ్రామ సర్పంచ్ భూమండ జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నిరోషా మహేందర్ గౌడ్, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దివ్య మకరజ్యోతి కార్తీక్, ఉప సర్పంచ్ కొల్లూరు లత నాగరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, బుగ్గ కొమురయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ మేట్స్ చేయుత...

**మోతె ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ):**

టెన్త్ క్లాస్ మెట్ కొరుపెల్లి తిరుపతయ్య అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది అందుకు క్లాస్మేట్స్ వాళ్ళు కొంత ఆర్థిక సాయం గా 16000 వారి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కారంగుల శ్రీనివాస్ గౌడ్ బత్తిని వెంకటేశ్వర్లు కొరుపెల్లి మధుసూదన్ జలగం



తిరుపతయ్యకొరుపెల్లి వెంకటేశ్వర్లు బత్తిని శ్రీశైలం చింతకాయల శ్రీశైలం బయ్యు కృపాకర్ కందిబండ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభం

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య

**ఆలేరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బస్టాండు సమీపంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. అవసరమైన చోట్ల ప్రజల సౌకర్యం చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సేవ తో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఫౌండేషన్ చైర్మన్ అనిత, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, సిఐ యాలాద్రి, పట్టణ అధ్యక్షులు ఎజాస్, మాజీ ఎంపీపీ అశోక్, కౌన్సిలర్లు ఆంజనేయులు ,సంపత్, నాయకులు విజయ్ కుమార్ ,వెంకటస్వామి, మురళి ,శ్రీనివాస్ ,అనిల్, శ్రీనివాస్, శ్రీకాంత్ ,ఇమ్రాన్ ,భాస్కర్ పాల్గొన్నారు.

# పది ఫలితాలలో నాగార్జున ప్రభంజనం..

నూతనకల్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగరవేసి నియోజకవర్గ స్థాయి ర్యాంకులు సాధించి మార్కుల ప్రభంజనం సృష్టించారు.నోముల శ్రీనిత 573, రంగు మహాలక్ష్మి 568 మార్కులు సాధించి టాపర్లుగా నిలువగా మరో 22 మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులను సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.కాగా ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మొహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్,సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి,నవ్య,హేమలత, సునీత,యాస్మిన్,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# బైపాస్ లో కారు భీభత్సం..

## రెండు బైకుల్ని, పాదాచారి ని ఢీ

## ఒకరి మృతి, ఇరువురికి గాయాలు

## పెద్దఎత్తున రాస్తారోకో

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ లో అతి వేగంగా వచ్చిన కారు బీభత్సం సృష్టించింది.. రెండు బైకుల్ని.. పాదాచారిని.. ట్రాక్టర్ ను ఢీ కొట్టింది.. ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇరువురు గాయాల పాలైన సంఘటన జరిగింది. దీంతో క్రోపోద్రిక్తులైన మృతుని బంధువులు, గ్రామస్తులు నందిపాడు బైపాస్ వద్ద భారీ ఎత్తున నిరసన,రాస్తారోక కార్యక్రమం చేపట్టారు.స్థానికులు, బాధిత బంధువులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టిఎస్ 16 ఇ ఎక్స్ 0015 నెంబర్ గల కారు బైపాస్ వద్ద ఓ లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో అదే సమయంలో బైక్ పై వెళుతున్న మైసమ్మ కుంట తండాకు చెందిన ధనావత్ భాస్కర్ తప్పించే క్రమంలో బలంగా ఢీ కొట్టింది,అదే స్పీడులో రోడ్డుపక్కగా నిల్చున్న అదే గ్రామానికి చెందిన మెగావత్ మంగ్త (45) ను బలంగా ఢీ కొట్టడంతో పాటు రోడ్డుపై వెళ్తున్న మరో పాదాచారి సమ్మెటి సన్నీని ఢీ కొట్టి సమీపంలో నిలుచున్న టాక్టర్ను ఢీ కొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో మంగ్త తీవ్ర గాయాలతో చనిపోగా, భాస్కర్ కాళ్లు విరిగిపోయాయి, సన్నీకి గాయాలయ్యాయి. ప్రమాదం పై సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మైసమ్మ కుంట తండా గ్రామస్తులు, పలువురు నాయకులు ఘటన స్థలానికి చేరుకొని భారీ ఎత్తున నిరసన చేపట్టారు. సుమారు మూడు గంటలు రోడ్డుపై బైఠాయించడంతో అద్దంకి- నార్కట్పల్లి రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. బైపాస్ నందిపాడు చౌరస్తా సమీపంలోనే





రెండు వైన్స్ లు ఏర్పాటు చేయటం వలన తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోగా కొందరు క్షతగాత్రులుగా మిగిలారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అండర్ పాస్ లు,ఫ్లైఓవర్లు కడతామని హామీలిచ్చిన నాయకులు ఇంతవరకు అమలు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి అంటూ ఆందోళనకారులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నష్ట పరిహారం చెల్లించాలని, హామీ ఇచ్చేందుకు ఎమ్మెల్యే తరలిరావాలంటూ భీష్మించుకుని కూర్చోవడంతో చాలా సమయం నిరసన కొనసాగింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడి ట్రాఫిక్ ను నియంత్రించారు.

# రానున్న మూడేళ్లలో 10 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం

## దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా తెలంగాణలో ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ. 5 లక్షలు మంజూరు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రానున్న మూడేళ్లలో 10 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో అభివృద్ధి



కార్యక్రమాలను వేగవంతం చేశామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బుధవారం ఆయన నల్లగొండ పట్టణం 41వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించుకున్న ఇంటిని ఇంటి యజమానులు శ్రీనివాసరావు, పద్మ దంపతుల చే గృహప్రవేశం చేయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో పదివేల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా తెలంగాణలో ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తుండటం విశేషమన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ. 1.70 లక్షల వరకు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. నల్గొండ పట్టణంలో ఇప్పటికే సుమారు 700 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలకు సంబంధించిన సమస్యలను క్యాబినెట్లో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. నల్గొండ నియోజకవర్గానికి 10000 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా 5000 ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణములో దేవరకొండ రోడ్డు, నార్కట్పల్లి రోడ్డు, తిప్పర్తి రోడ్డు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలిస్తున్నామని, అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ కాలనీ నిర్మాణం చేపడతామని చెప్పారు. గతంలో కలెక్టరేట్ వెనుక భాగము లో జర్నలిస్టులకు 8 ఎకరాల స్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో పరిశీలించడం జరిగిందని, త్వరలో కలెక్టర్ తో మాట్లాడి అవసరమైతే సీఎం దృష్టికి తీసుకుపోయి జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఓపిక పాటించాలని మంత్రి






సూచించారు. మిల్లర్లు తేమ శాతం అధికంగా ఉందని ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియ కొంత ఆలస్యమైందని, ఇప్పటికే 50 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేలా అధికారులతో, కలెక్టర్తో నిరంతరం సమీక్ష చేస్తున్నామని వెల్లడించారు. అలాగే నల్గొండలో వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మేయర్, అధికారులతో సమన్వయం చేస్తూ ట్యాంకులను నింపడం, అవసరమైన చోట బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, మామిడి కార్తీక్, తదితరులు ఉన్నారు.

# వైద్య విద్యలో మెరిసిన నీర్నెముల ఆడబిడ్డ

## తల్లిదండ్రుల, మామయ్య ల కోరిక నెరవేర్చిన డాక్టర్ దివ్య

**రామన్నపేట ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి ఆ ఇంటి వెలుగు అన్న పెద్దల మాటను అక్షరాలా నిజం చేసింది ఆ యువతి. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల దివ్య , వైద్య విద్య లో అద్భుత ప్రతిభకనబరిచి ఎంబిబిఎస్ పట్ట అందుకుంది. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ సైన్సెస్ కాన్వొకేషన్ లో విసి డాక్టర్ కే రమేష్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ విమల థామస్ ల చేతుల మీదుగా ఆమె ఎంబీబీఎస్ పట్టాను అందుకున్నారు. పీ జీ పూర్తి చేసి, సామాన్యులకు వైద్యం అందిస్తాను. అదే తల్లిదండ్రుల, మా మామయ్య ల ఆశయం. డాక్టర్ ముత్యాల దివ్య అన్నారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ముత్యాల దివ్య ని అభినందించారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# పాఠశాల ఆవరణలో తొలగింపులపై ఫిర్యాదు

**అనుమతి లేకుండా జెండా దిమ్మె, చెట్ల తొలగింపుపై గ్రామస్తుల అభ్యంతరం**

**ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత**

**చౌటుప్పల్, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ):**

మండలంలోని తుప్రాన్‌పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చోటుచేసుకున్న మార్పులు వివాదానికి దారితీశాయి. పాఠశాల ప్రాంగణంలోని జాతీయ జెండా దిమ్మెతో పాటు, అక్కడ ఉన్న వేప చెట్లను ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా స్థానిక సర్పంచ్ బక్కతట్ల రాధిక ఆమె భర్త శ్రీశైలం మరికొందరు వ్యక్తులు తొలగించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయమై బుధవారం ఎంపీడీఓ సందీఫ్ కుమార్‌కు చౌటుప్పల్ లో వినతిపత్రం అందజేశారు. ?పాఠశాల ఆవరణలో దశాబ్దాలుగా



ఉన్న జెండా దిమ్మెను, నీడనిచ్చే చెట్లను గ్రామ సర్పంచ్ ప్రతినిధులు మరికొందరితో కలిసి నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలా ఏకపక్షంగా తొలగింపులు చేపట్టడం సరైన పద్ధతి కాదని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. ?ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, పాఠశాల ప్రాంగణాన్ని ఆక్రమణలకు గురికాకుండా రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వార్డు సభ్యులు వేమూరి బాలకృష్ణ, మంతపురి మల్లయ్య, మాజీ సర్పంచ్ ధర్మలింగం, గ్రామస్తులు అశోక్, అంజనేయులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శిస్తే ఊరుకునేది లేదు



**మఠంపల్లి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ ఆధ్వర్యంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్వతంత్ర అభ్యర్థి పిల్లుట్ల రఘు బిఆర్ఎస్ పార్టీలో జాయినింగ్ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త వంటేద్దు నరసింహారెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై పి బాబు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడం సాధికాదని కనీస వార్డ్ మెంబర్ కూడా గెలవని వంటేద్దు నరసింహారెడ్డి మంత్రి పై అనుచిత వాక్యాలు చేసినందుకు గాను మఠంపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# స్టేట్ 2వ ర్యాంకుతో జయ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో జయ పాఠశాల మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది.బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఈసారి స్టేట్ స్థాయిలో రెండో ర్యాంకు సాధిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.దాసరి రిత్విక 596 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు సాధించడం విశేషం.ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు గణనీయమైన ప్రతిభ కనబరిచారు.మొత్తం 11 మంది విద్యార్థులు 590 పైగా మార్కులు సాధించగా, 61 మంది 580 పైగా, 143 మంది 570 పైగా, 238 మంది 560 పైగా, 330 మంది 550 పైగా, 586 మంది 500 పైగా మార్కులు సాధించారు.హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించడం పాఠశాల స్థాయి విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది.590 పైగా మార్కులు సాధించిన వారిలో దాసరి రిత్విక (596), బోడ ప్రసన్న (595), కట్ట దేవి ప్రియ (594), పోతుగంటి శ్రీశ్వాస (594), బుడిగ సాన్విక (593), తిప్పన శ్రీజ రెడ్డి (593), క్రై రోజు హేమంత్ సాయి (592), బూరెడ్డి హర్షిత (591), కక్కిరేణి ప్రజ్వల (591), నిమ్మల



వైశాలి (591), తోవిటి సహస్ర (591) ఉన్నారు.ఈ సందర్భంగా జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మాలు మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# వానాకాలం పంటలకు నాణ్యమైన విత్తనాలు వినియోగించాలి ..జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వానాకాలం పంటల సాగులో రైతులు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలనే ఉపయోగించాలని, నకిలీ విత్తనాల జోలికి వెళ్లవద్దని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ అన్నారు.

రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్రికల్చర్ సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ స్పెషల్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టీంలు జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో పనిచేస్తూ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. ఎన్ ఫోర్స్‌మెంట్ టీంలు వారానికి కనీసం రెండు సార్లు తనిఖీలు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని 869 గ్రామ పంచాయతీలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వానాకాలం ప్రారంభానికి ముందే కాటన్ సీడ్స్,







ఎరువుల సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువులు విత్తనాల డిస్ట్రిబ్యూటర్లు రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు విక్రయించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లై, మార్కెటింగ్, అగ్రికల్చర్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మేలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లు ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో సమావేశాలు పూర్తి చేయాలని, సీడ్ మరియు ఫెర్టిలైజర్ డీలర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. కాటన్ సీడ్ మరియు పాడి సంబంధిత విత్తనాల స్టాక్ ఎంత ఉందో మండల ఆఫీసర్ కి చెప్పాలని లేనిచో జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. యూరియా మరియు ఇతర ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, అవసరమైతే వెంటనే జిల్లా స్థాయిలో చర్యలు తీసుకుని సరఫరా చేస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలపై టాస్క్ ఫోర్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు కఠినంగా నిఘా పెట్టి, కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ ఎస్పి రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.



# పది ఫలితాల్లో పది పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత

నిడమానూరు, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):నిడమనూరు మండలంలో ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవి మ మొత్తం 10 పాఠశాలల్లో ఐదు పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మరో ఐదు పాఠశాలలో 95 శాతం కంటే ఎక్కువ విద్యార్థులు పాసైయ్యారు. అదేవిధంగా మండలంలో మూడు ప్రైవేట్ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని మైనార్టీ గురుకులం,బాలికల




గురుకులంలో పుట్టా చిన్మ్మయి559 మార్కులు సాధించింది.బీసీ గురుకులాలలో కూడా నూరు శాతం ఫలితాలు సాధించారు .తుమ్మడం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారు కుంటిగొర్ల నందిని 556 మార్కులు వచ్చాయి. అదేవిధంగా ముకుందాపురం జెడ్ పి హెచ్ ఎస్ బాలికకు జి.శ్రావ్య కు 556 మార్కులు సాధించింది. వీరిద్దరూ మండల టాపర్లుగా నిలిచింది .మండల సెకండ్ టాపర్ లు గా జెడ్ పి హెచ్ ఎస్ నారమ్మగూడెం విద్యార్థి = .స్వప్నిక 555 మార్కులు . మండలంలో మంచి ఫలితాలు సాధించినందుకు మండల విద్యాధికారి లావూరి. వెంకన్న ప్రధానోపాధ్యాయులు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పార్టీ తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదని.. తాను అడగలేదని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు.అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

**ఇంటర్నెట్ డెస్క్:**

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు. లాభాపేక్ష రహితంగా ఉంటామంటూ సంస్థ ఏర్పాటైన తొలినాళ్లల్లో తనకు ఇచ్చిన మాటను తప్పారని ఆరోపించారు. సంస్థ ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు.లాభాలే లక్ష్యంగా ఏఐ సంస్థలు ఉండకూడదనే ఉద్దేశంతోనే తాను ఓపెన్ ఏఐ ఏర్పాటుకు సహకరించానని మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ విషయంలో గూగుల్‌కు పోటీగా ఒక లాభాపేక్ష రహిత సంస్థ ఉండాలని భావించి తాను శామ్ ఆల్ట్‌మన్‌తో (ఓపెన్ ఏఐ ప్రస్తుత సీఈఓ) చేతులు కలిపానని అన్నారు.'కావాలనుకుంటే నేనే ఒక కార్పొరెట్ ఏఐ సంస్థను ఏర్పాటు చేసి ఉండే వాడిని. కానీ నేను అలా చేయదలుచుకోలేదు. వాస్తవానికి చిన్న స్థాయిలో ఫర్-ప్రాఫిట్ సంస్థ ఏర్పాటుకు వ్యతిరేకమేమీ కాదు. కానీ తోక కుక్కను ఊపే స్థాయిలో పరిస్థితి దిగజారకూడదు. లాభాపేక్ష ఉన్న సంస్థగా ఓపెన్ ఏఐ మారడమంటే నా పెట్టుబడులను తప్పుదారి పట్టించినట్టే. టర్మినేటర్ సినిమాల్లోలా ఏఐ వల్ల మానవాళి భవిష్యత్తు చీకటి కాకూడదు. ఆశాజనక మార్గంలో మనం ముందుకు వెళ్లాలి' అని మస్క్ చెప్పుకొచ్చారు.ఏఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని మస్క్ అన్నారు. మరికొన్నేళ్లల్లో మానవ మేధను కృత్రిమే మేధ అధిగమిస్తుందని కూడా చెప్పారు. ఏఐ విషయంలో తాను ఆందోళనతో ఉన్నానని, ఈ భయాలు తనకు ఎప్పటి నుంచో ఉన్నాయని తెలిపారు.2015లో గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్‌తో ఒక చర్చా కార్యక్రమంలో మస్క్ పాల్గొన్నారు. ఏఐ భవితవ్యంపై పేజ్ అభిప్రాయాలతో మస్క్ చర్చ సందర్భంగా విభేదించారు. ఏఐతో మానవాళి అంతమైపోతుందని కూడా హెచ్చరించారు. అయితే మస్క్ వాదనలను పేజ్ కొట్టిపారేశారు. కృత్రిమ మేధపై మస్క్ అనవసర అనుమానాలు పెంచుకున్నారని అభిప్రాయపడ్డారు. అయితే, 2015 నాటి చర్చే తనకు లాభాపేక్ష రహిత ఏఐ సంస్థను నెలకొల్పాలన్న ఆలోచనను కలిగించిందని కూడా మస్క్ తాజాగా కోర్టు విచారణలో చెప్పారు.మస్క్, శామ్ ఆల్ట్‌మన్, మరికొందరు కలిసి 2015లో ఓపెన్ ఏఐని లాభాపేక్ష రహిత సంస్థగా ఏర్పాటు చేశారు. అయితే, 2018లో మస్క్ సంస్థ బోర్డు నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత ఏఐపై పరిశోధన కోసం పెట్టుబడులను ఆకర్షించేందుకు ఓపెన్ ఏఐ 2019లో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులోని పెట్టుబడులపై వచ్చే లాభాలపై పరిమితి విధించింది. పరిమితికి మించిన లాభాలన్నీ లాభాపేక్ష రహిత మాతృసంస్థకు చెందుతాయని పేర్కొంది. అయితే, ఈ మార్పులపై సందేహాలను వ్యక్తం చేస్తూ మస్క్ కోర్టుకెక్కారు.

# ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

**ఇంటర్నెట్ డెస్క్:వ**

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది. ఒపెక్ నుంచి బయటకు రావాలనే యూఏఈ నిర్ణయం వల్ల చమురు ఉత్పత్తుల్లో, ధరల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. యూఏఈ నిర్ణయం వల్ల భారతదేశం బాగా లాభపడబోతున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశం ముడి చమురు కోసం పూర్తిగా దిగుమతుల పైనే ఆధారపడుతుంది. ఇంధన భద్రత, చమురు ధరలను నియంత్రించడం కోసం ఉత్పత్తిని పెంచాలని చాలా కాలంగా ఒపెక్ దేశాలను భారత్ కోరుతోంది. అయితే సౌదీ నేతృత్వంలోని ఒపెక్ అందుకు సానుకూలంగా స్పందించడం లేదు. అయితే ఒపెక్ నుంచి స్వేచ్ఛ లభించడంతో యూఏఈ ఇకపై చమురును భారీగా ఉత్పత్తి చేయగలుగుతుంది . ప్రస్తుతం భారత ముడి చమురు అవసరాల్లో దాదాపు పది శాతం యూఏఈ నుంచి దిగుమతి అవుతున్నాయి. ఒపెక్ నియంత్రణ లేకపోడంతో భవిష్యత్తులో యూఏఈ నుంచి భారత్‌కు దిగుమతులు భారీగా పెరగవచ్చు. దీని వల్ల చమురు ధరలు తగ్గుతాయి. సరఫరా మెరుగుపడుతుంది. గల్ఫ్ దేశాలన్నింటిలోనూ యూఏఈతోనే భారత్‌కు స్నేహబంధం ఎక్కువ. భారత్‌లో యూఏఈ భారీగా పెట్టుబడులు కూడా పెట్టింది. కాబట్టి యూఏఈ నుంచి చమురు దిగుమతులు భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశాలు కనబడుతున్నాయి.ఒపెక్ నుంచి యూఏఈ వైదొలగడం వల్ల పడే ప్రభావం ప్రస్తుతానికి పెద్దగా ఉండదు . హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత పూర్తి స్పష్టత వస్తుంది. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత ప్రపంచ సరఫరాలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. ఒపెక్ నియంత్రణ లేకపోవడం వల్ల యూఏఈ భారీగా చమురు ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చమురు ధరలు భారీగా దిగి వచ్చే అవకాశం ఉంటుంది.

# టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం హాస్యాస్పదం: కోమటిరెడ్డి

**యాదాద్రి**

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు.

## మంత్రి పదవిపై ...

మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

